


శుక్రవారం 15 ఆగస్టు 2025 పేజీలు : 10

# మత్తుగా గమ్మత్తుగా కల్తీ కల్లు విక్రయాలు



అల్లాదుర్గం మండలంలో కల్తీ కల్లు విక్రయాలు.

రాంపూర్, కాయిదం పల్లి గ్రామాలల్లో జోరుగా కల్తీ కల్లు

దుకాణాలు, డిపోలపై ఎక్సైజ్ అధికారుల నిఘా కరువు

# నా దేశం అగ్నిపూనిత, మహోగ్ర రుద్రకాళిక

శత్రువుల కు మరపిరంగులం.. దేశమాత రక్షణ కోసం అ శువులు బాసిన అమరవీరులకు జోహార్లు అర్పిద్దాం,,,

దేశం నీకేమిచ్చింది కాదు దేశం కోసం సేవ చేయాలి,,, స్వాతంత్ర సమరవీరులకు సలాము చేయు,,,,

నీ సార్వభౌమత్వ రక్షణకు ఎదురొడ్డి పోరాడు,,, అణు అణువులో భరతమాత ను నిలుపుకో,,,,,

శత్రువులకు సింహ స్వప్నంగా మారాలి,,,,,79వ స్వాతంత్ర దినోత్సవం దేశ రక్షణకు ప్రతిజ్ఞ కావాలి,,,,,



5



# ప్రకృతి విపత్తులలో ప్రజల రక్షణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నాం



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

వరద ప్రవాహక ప్రాంతాల కాజ్వే కల్వర్టు దగ్గర పటిష్ట పోలీస్ భద్రత జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

వాతావరణం ప్రతికూల ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయి అన్న హెచ్చరికల మేరకు అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం

జిల్లా పాలన అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు బిజీ

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు

సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు

భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్



## దిండా రైతుల అరెస్టు రాజకీయ దుమారం

**అదిలాబాద్ :** పోడు భూముల వివాదం గురించి ముఖ్యమంత్రికి వివరించేందుకు హైదరాబాద్ వస్తున్న కుమ్రమ్ భీమ్ ఆసిఫాబాద్‌లోని దిండా రైతుల అరెస్టు రాజకీయ దుమారం రేపుతోంది. రైతుల అరెస్టును బీఆర్ఎస్ ఖండించింది. ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీసు వాహనాన్ని అడ్డుకున్నారు. జోక్యంచేసుకున్న పోలీసులు ఆయన్ని కూడా అరెస్టు చేశారు. ఈ అరెస్టులతో బీఆర్ఎస్ నాయకులు భగ్గుమంటున్నారు. శాంతియుతంగా చింతలమానేపల్లి మండలంలోని దిండా నుంచి పాదయాత్రగా వస్తున్న రైతులను అరెస్టు చేయడాన్ని తప్పుపట్టారు బీఆర్ఎస్‌నేతలు. 40 మంది రైతులను రేవంత్ రెడ్డి కలిస్తే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. ఇలా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ రైతులను తరలిస్తున్న బస్‌ను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆయనకు బీఆర్ఎశ్ పార్టీ శ్రేణులు అండగా నిలబడ్డారు. కాగజ్నగర్ కోసిని గ్రామం ప్రాణహిత భవన్ వద్ద బస్సును అడ్డుకున్నారు.ఒక్కసారిగా ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్ అనుచరులతో వచ్చి బస్‌ను అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు దౌర్జన్యానికి దిగారని నేతలు ఆరోపిస్తున్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అంటున్నారు. అరెస్టులకు భయపడేది లేదని వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. అరెస్టుకు ముందు మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణకుమార్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పోడు భూములకు పట్టాలిచ్చి,అటవీ అధికారుల దౌర్జన్యాల నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ ముఖ్యమంత్రిని కలవడానికి వస్తుంటే ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. పోడు రైతులను అరెస్ట్ చేయడం పిరికిచర్య అని అభిప్రాయపడ్డారు. రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి మూడు బస్సుల్లో రైతులను తిరిగి ఆసిఫాబాద్ జిల్లాకు తరలించడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. "రైతులు తమ బాధలు చెప్పుకోవడానికి వస్తే అరెస్ట్ చేయడమేంటి. ముఖ్యమంత్రి బాధలు వినాల్సింది పోయి, న్యాయం చేయకుండా అరెస్టు చేయడం దారుణం. రైతు డిక్లరేషన్ పేరు చెప్పి రైతులకు బేడీలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది. లగచర్లలో,గద్వాలలో రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం నేడు దిండా రైతులను అరెస్ట్ చేసింది." అని మండిపడ్డారు. కేసిఆర్ పాలనలో రైతులు స్వర్ణయుగం చూసారని,రేవంత్ రెడ్డి వచ్చాక రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని ప్రవీణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలనలో 550 మంది రైతులు మరణించారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి మానవత్వం ఉన్న ముఖ్యమంత్రి అయితే రైతులను కలిసి మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపేవారన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో రైతుల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ, రాజ్యాంగం పట్టుకొని జీవించే హక్కు ఆర్టికల్ 21 గురించి మాట్లాడుతున్నారని, కానీ తెలంగాణలో రైతులు తమ బాధలు చెప్పుకుందామంటే అరెస్ట్ చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు ఎలాంటి నిరసన,ధర్నాలు చేయలేదని శాంతియు తంగా సమస్యల కోసం పాదయాత్ర చేస్తే అరెస్ట్ చేయడం దారుణమన్నారు ప్రవీణ్. వారి ఓట్లతో గెలిచిన బిజెపి ఎమ్మెల్యే మాట్లాడడంలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి,కేంద్ర అటవీ శాఖ మంత్రికి ఈ విషయాన్ని ఎందుకు చేరవేయడం లేదని, ఎందుకు న్యాయం చేయడంలేదని నిలదీశారు. వెంటనే ప్రభుత్వం రైతులను విడుదల చేయాలని,వారికి పోడు భూములపై హక్కులు కల్పించి న్యాయం చేయాలన్నారు.

## కళ్ల ముందే కుప్పకూలిన భవనం

**హైదరాబాద్ :** ధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోత వానతో అధిక వర్షపాతాలు నమోదు అవుతున్నాయి. ఇటు హైదరాబాద్ మహానగరం వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. వరుణాగ్రహానికి రోడ్లు, లోతట్టు కాలనీలు చెరువులు, నదులను తలపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఎక్కడ ఏ మ్యాన్ హోల్ ఉందో తెలియని పరిస్థితి. నాలాలు కూడా విపరీతంగా ఉప్పొంగి ప్రవహిస్తాయి. భారీ వర్షానికి మూసీ నదికి వరద పోటెత్తింది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఈ పరిస్థితుల్లో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు పదేపదే హెచ్చరిస్తున్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి బేగంబజార్‌లో పురాతన బిల్డింగ్ కుప్పకూలిపోయింది. ఈ ఘటన సమయంలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. శిథిలావస్థకు చేరుకున్న భవనానన్ని కూల్చేయాలని జీహెచ్ఎంసీ అధికారులు గతంలోనే నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ భవన యజమాని పట్టించుకోలేదని అధికారులు తెలిపారు. కాగా, బేగంబజార్ ప్రాంతంలో ఇలాంటి పురాతన బిల్డింగ్స్‌లోనే వ్యాపారులు షాప్స్ కొనసాగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో.. కూలిపోయే స్థితిలో ఉన్న భవనాలను కూల్చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

101అత్యంత ప్రమాదకరస్థితిలో సింగూరు డ్యామ్

## మొన్న జూరాల, నిన్న మంజీరా.. నేడు సింగూరు డ్యామ్‌కు మోగిన డేంజర్ బెల్స్

హైదరాబాద్ : సింగూరు డ్యామ్ అత్యంత ప్రమాదకరస్థితిలో ఉన్నదని, దీనిపై తక్షణం స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) హెచ్చరించిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. మొన్న జూరాల ప్రాజెక్టుకు ప్రమాదఘంటికలు.. నిన్న మంజీరా బ్యారేజీకి పొంచి ఉన్న ముప్పు.. నేడు సింగూరు డ్యామ్‌కు డేంజర్ బెల్స్ మోగాయని కేటీఆర్ పేర్కొన్నారు.ఇతర ప్రాజెక్టులకు రిపేర్లు వస్తే తప్పులేదనట్టు ఫోజులు కొట్టే కాంగ్రెస్, బీజేపీ నేతలు.. కాళేశ్వరంపై మాత్రం బురదజల్లడం.. వాళ్ల దిగజారుడుతనానికి నిదర్శనం అని మండిపడ్డారు. ప్రాజెక్టులు కట్టాక

## పిడుగుపాటుకు పాడి పశువు మృతి

**చేర్యాల ఆగష్టు14(ప్రజాజ్యోతి):** పిడుగుపాటుకు గురై పాడి పశువు మృతి చెందిన సంఘటన మండలంలోని ఆకునూరు గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. కోయినేని యాదయ్య అనే రైతుకు చెందిన పాడి పశువు బావి దగ్గర కట్టేసి ఉండడంతో ఉరుములతో



కూడిన వర్షానికి పిడుగు పడి మృతి చెందినది. సుమారు రూ. 1.50 ఒక లక్ష యాభై వేలు నష్టం వాటిల్లిందని బాధిత రైతు కన్నీరుమున్నీరయ్యాడు. ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నాడు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**హుస్నాబాద్ ఆగష్టు 14(ప్రజా జ్యోతి):** శ్రీకృష్ణుడి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కృష్ణవేణి (మాంటిస్సోరి) హైస్కూల్ లో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం రోజున పట్టణంలోని కృష్ణవేణి మాంటిస్సోరి హై స్కూల్ లో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కృష్ణుడు, గోపికల వేషాధారణలో చిన్నారులు ఎంతగానో ఆకట్టుకున్నారు. చిన్ని కృష్ణులు ఉట్టి కొడుతూ ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అబ్దుల్ మన్నన్ మాట్లాడుతూ కృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకొని జరిపే ఈ పండుగ భక్తి మార్గాన్ని, ధర్మ మార్గాన్ని , ఆయన జీవన తత్వాన్ని బోధిస్తుందని తెలిపారు. ధర్మం కోసం కట్టుబడటం, ధర్మ మార్గంలో ముందుకెళ్లడం నేటి సమాజానికి అత్యంత ముఖ్యమని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కె. రవీందర్, షాజు థామస్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు

**కరీంనగర్ :** శ్రీకృష్ణుని లీలలు చాలా మహిమాన్వితమైనవని ఆనందాన్ని కలిగిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కరీంనగర్ లోని కొత్తపల్లిలో ని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల, వావిలాలపల్లిలో అల్ఫోర్స్ టైనీ టాట్స్ , అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్స్, కిసాన్ నగర్ లో అల్ఫోర్స్ హై స్కూల్, భగత్ నగర్ లో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ మంకమ్మతోటలో గల అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ లో వేడుకగా నిర్వహించినటువంటి ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో అందంగా అలంకరించినటువంటి శ్రీకృష్ణుని విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ పూలమాలలను సమర్పించి కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనదేశంలోనే కాకుండా ప్రపంచంలో ఈ పండుగను వేడుకగా జరుపుకుంటారని చెప్పారు. శ్రీకృష్ణుని చరిత్ర చాలా విశిష్టమైనదని ధర్మము గురించి తెలిపినటువంటి విషయాలు ఆలోచింప చేస్తాయని వారు



చెప్పారు. శ్రీకృష్ణాష్టమిని గోకులాష్టమి జన్మాష్టమని కూడా పిలుస్తారని, శ్రావణ మాసం కృష్ణపక్షంలోని 8వ రోజున వేడుకలను చాలా వైభవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పారు కృష్ణాష్టమి పరిష్కరించుకుని పలు ఆలయాల్లో శ్రీకృష్ణుని విగ్రహాలకు వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేక కార్యక్రమాన్ని చాలా వైభవపేతంగా నిర్వహిస్తారని స్వామివారిని ఉయ్యాలలో వేసి ఊపుతానని ఈ ఘట్టం అపూర్వమైనదని అనందాన్ని ఇస్తుందని వారు చెప్పారు చిన్నారులందరు శ్రీకృష్ణ వేషధారణలో సమూహంగా ఏర్పడి ఉట్టి వేడుకలలో పాల్గొంటారని ముఖ్యంగా శ్రీ కృష్ణ జన్మస్థలమైన మథుర లో వారం రోజులపాటు సందడిగా ఈ కార్యక్రమాలను వేడుకగా నిర్వహించడమే కాకుండా పలు భజనలు కీర్తనలను, శ్రీకృష్ణ వైభవాన్ని తెలిపినటువంటి చరిత్రను చదువుతారని వారు పూర్తి చేశార, స్త్రీలు దాండియా ఆడుతూ పురుషులందరూ వివిధ రకాల వృత్యాలతో స్వామివారిని పూజిస్తారని వారు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా 25 మంది విద్యార్థులు రాధా గోపిక వేషధారణలో విచ్చేశారు పండుగ వాతావరణాన్ని అని రెట్టింపు చేశారు, వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ముఖ్యంగా గోవర్ధన గొప్పతనం నాటిక చాలా ఆలోచింపజేసింది. ప్రాంగణమంతా జై శ్రీ కృష్ణ జై శ్రీ కృష్ణ నామంతో మారు మ్రోగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

**ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు**

**సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు**

**భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్**



**మెదక్ (ప్రజాజ్యోతి) 14 ఆగస్టు :** రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలుఉంటాయ ని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమై న ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలనిరాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో మంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీ లో మెదక్ కలెక్టరెట్ లోని వీసీ హల్ నుండి జిల్లా ఎస్పీ డీ . వి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, తెలుసుకు న్నారు.రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్న మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లనుఅప్రమత్తం చేశారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లనుఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షంనీరు నిల్వకుండా తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించా రు.అంటువ్యాధులు ప్రబల కుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో వర్షాలు వరదల వల్ల ప్రజలుకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా వివరించారు.ఈ వీసీ లో సంబంధిత శాఖల వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ నిర్మాణం. డబ్బులను దుర్వినియోగం కాకుండా నిరోధించాలని విజ్ఞప్తి



.బ్యాంక్ మేనేజర్, డి.సి.సి.బి. మెదక్, బ్రాంచ్ వినతి పత్రం


**కల్హే ర్ 14. ఆగస్టు ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ – క్రిష్ణాపూర్ పి.ఎ.సి.యస్. ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ప్రహరి గోడ నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయించి సొసైటీ డబ్బులను దుర్వినియోగం కాకుండా కాపాడుట గురించి.. –పై విషయమును పురస్కరించుకొని తమరితో మనవి చేయునది సొసైటీ సభ్యులము, మా సొసైటీకి సంబందించిన ఖాళీ స్థలమునకు ఆనుకొని ప్రభుత్వ గౌటాన్ స్థలము కలదు. ఇట్టి ఖాళీ స్థలములో గ్రామస్థులు, యూత్ సభ్యులు వివిధ కార్యక్రమాలు నిర్వహించుకుంటారు. ఈ స్థలం గ్రామస్థులకు పలు రకాలుగా ఉపయోగంలో ఉన్నది. కానీ ప్రస్తుతము ఇట్టి స్థలములో సి.ఎ.సి.యస్. క్రిష్ణాపూర్ ఆధ్వర్యంలో భారి ఎత్తున ప్రహరిగోడ నిర్మాణము చేయదలచినారు. దీని వలన సొసైటీలో అత్యవసరాల వినియోగం కొరకు నిల్వ ఉన్న డబ్బులు అధిక మొత్తంలో ఖర్చు అవుతాయి మరియు ప్రహరి గోడ నిర్మాణం వలన అటు సొసైటీకి కాని, ఇటు గ్రామ ప్రజలకు గాని ఎలాంటి ప్రయోజనం లేదు. ప్రస్తుతం ఉన్న సభ్యులు కొందరు సొసైటీలో నిల్వ ఉన్న షేర్ అమౌంట్ మరియు కమీషన్ అమౌంట్ మొత్తాన్ని ఎదోవిధంగా ఖర్చుచేసి నిల్వ ఉన్న డబ్బులు ఖాళీ చెయ్యాలని చూస్తున్నారు. ఇలా చేయడం వలన సొసైటీ క్లిష్ట పరిస్థితులలో ఉన్నప్పుడు ఇబ్బందులు నిర్మించే ప్రహరిగోడ విషయంలో పూర్తి విచారణ జరిపించి అక్కరలేని ప్రహరిగోడ నిర్మాణము చెయ్యకుండా నిలుపుదల చేయించి సొసైటీ డబ్బులను కాపాడగలరని తమరితో మనవి చేయుచున్నాము.

## బీజేపీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా అమ్రాది యెల్లయ్య



**కొండాపూర్ ప్రజా జ్యోతి** భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా కమిటీని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో నూతన కమిటీని ప్రకటించారు.ఆ కమిటీలో కొండాపూర్ గ్రామానికి చెందిన అమ్రాది యెల్లయ్యను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు.ఈ సందర్భంగా అమ్రాది యెల్లయ్య మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి అలాగే తన ఎన్నికకు ప్రత్యక్షంగా,పరోక్షంగా దోహధపడిన రాష్ట్ర జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.జాతీయ పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలో నాకు అవకాశం కలిగినందున పార్టీ యొక్క నియమ నిబంధనలకు కట్టుబడి ఉండి పార్టీ సిద్ధాంతాలను విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.అదే విధంగా నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను, కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహ పథకాలను అట్టు అడుగున ఉన్న ప్రజలకు చేరేలా పని చేస్తానని తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ



**జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఏం. పద్మ దేవేందర్రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి**

**హవేలీ ఘనపూర్ ( ప్రజా జ్యోతి)** హావేలి ఘనపూర్ మండలంలోని రాజీపేట్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బుచ్చమ్మగారి.స్వప్న దుర్గారావు కుమార్తె. నివేదిక వివాహం అమలేశ్వర్ రావు తో గురువారం హైద్రాబాద్, గాజులరామరంలో కెవిఎస్ కన్వెన్షన్ హాల్ లో జరిగింది ఈ వివాహానికి జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, హావేలి ఘనపూర్ మాజీ జెడ్పిటిసి సుజాత శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు. శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు యమిరెడ్డి, సాయగౌడ్, కిషన్ నాయక్, నాయకులు గోపాల్ రావు, భిక్షపతి రెడ్డి, సిద్ధగౌడ్, సంతోష్ గౌడ్, ఆంజనేయులు, సయ్యద్ అలీ, తదితరులు ఉన్నారు.

## సబ్ కలెక్టర్ ఆఫీసులో హెల్ప్ లైన్ నంబర్.



**నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి.**

**కల్హే ర్. 14. ఆగస్టు ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు గ్రామాలలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారీ వర్షాల నేఫథ్యంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు చేసినట్లు సబ్ కలెక్టర్ ఉమా హారతి తెలిపారు. దీంతో ప్రజలు ఏమైనా సమస్యలు ఎదుర్కొంటే తక్షణ సహాయం అందించవచ్చని పేర్కొన్నారు. కావున సబ్ డివిజన్ పరిధిలో వర్షాల వల్ల ఏ సమస్య తలెత్తినా వెంటనే నంబర్లకు సమాచారం ఇవ్వాలని దీంతో త్వరితగతిన సమస్యను పరిష్కరించే అవకాశం ఉంటుదని పేర్కొన్నారు

# ప్రకృతి విపత్తులలో ప్రజల రక్షణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నాం





జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
వరద ప్రవాహక ప్రాంతాల కాజ్వే కల్వర్టు దగ్గర పటిష్ట పోలీస్ భద్రత
జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు
వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ
వాతావరణం ప్రతికూల ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు
పడతాయి అన్న హెచ్చరికల మేరకు అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం
జిల్లా పాలన అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు బిజీ

మెదక్ (ప్రజాజ్యోతి) 14 ఆగస్టు: హవేలి ఘన్పూర్ మండలం ధూప్ సింగ్ తండా లో లెవెల్ కాజ్వే, పోచారం డ్యాము సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ప్రకృతి విపత్తులలో ప్రజల రక్షణకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం హవేలీ ఘన్పూర్ మండలం ధూప్ సింగ్ తండా, పోచారం డ్యామును జిల్లా పాలన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ అప్రమత్తతే శ్రీరామరక్ష సహాయక చర్యల్లో జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ప్రజలెవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని , సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన ధూప్ సింగ్ తండా లో హై లెవెల్ బ్రిడ్జి పనులు వర్షాభా ప్రభావంతో ప్రస్తుతం ఆగిపోయిన పనులను ప్రారంభించి నిర్మాణం పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ప్రస్తుత వాతావరణ పరిస్థితి నిర్మాణుష్యంగా ఉందని సంభవించినసమర్థవంతంగా ఎదుర్కోవడానికి యంత్రాంగం సంసిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరద ప్రవాహ ఉధృతి ఉన్నప్పుడు వాగులు చెరువులు దాటడం చేయరాదని భారీ కేడ్లు ఏర్పాటు చేసి పోలీస్ యంత్రాంగంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు రెవెన్యూ వ్యవసాయ, పోలీస్, ఆరోగ్యశాఖ, పంచాయతీరా జ్ ఆర్ అండ్ బి అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉంటూ పరిస్థితులను బేరీజు వేసుకొని సంసిద్ధతలో భాగంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నా మన్నారు. జిల్లాలో వరదలకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కొనేం దుకు 10 మంది సభ్యులతో 01 ఎస్.డి. ఆర్.ఎఫ్ బృందం జిల్లా అధికారులతో సిద్ధంగా ఉన్నామని, ప్రజల రక్షణకు కావలసిన పరికరాలు అందుబాటులో పెంచడం జరిగిందని, పోలీసు అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లాలో వర్షపాత నమోదును దృష్టిలో పెట్టుకుని వర్షాలు సాధారణ స్థాయికి వచ్చేవరకు యంత్రాంగం పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో పోలీసు యంత్రాంగం ప్రజలకు రక్షణ కల్పించడంలో సమర్థవంతంగా పనిచేస్తుం దని అధిక వర్షాలు వల్ల వాగులు చెరువులు ఉన్న దగ్గర పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎవరిని కూడా ఆ ప్రాంతాలకు వెళ్లకుండా చూస్తున్నామ న్నారు. పోలీస్ హెడ్ క్వార్టర్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని నిరంతరం పర్యవేక్షిస్తు న్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఇతర జిల్లా అధికారుల సమన్వయంతో పనిచేస్తున్నామని వివరించారు. అనంతరం పోచారం డ్యాం సందర్శించి నీటి ప్రవాహ ఉధృతి నీటిమట్టం వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు, ఇతర పోలీసు అధికారులు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాక్‌సాండ్ మినరల్స్ ఆధ్వర్యంలో ఉచిత మొక్కల పంపిణీ



మాదారం గ్రామంలో 400 మొక్కలను
పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్ వెంకటరమణ

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో రాక్ సాండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటరమణ చేతుల మీదుగా 400 మామిడి, పనస మొక్కలను ఇంటికి ఒక్కటి చొప్పున గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆక్సిజన్ మానవ జీవితానికి మూలస్థంభమని, చెట్లు పెంచడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి ఆయురారోగ్యాలను అందించవచ్చుని ఆయన స్పష్టం చేశారు. రాక్‌సాండ్ మినరల్స్ సంస్థ ఉచితంగా మొక్కలను పంచడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో శానిటైజేషన్ అధికారి నవీన్ కుమార్, రాక్‌సాండ్ మినరల్స్ ప్రతినిధి సుబ్బారావు, మాజీ సర్పంచ్ గౌడ్, విద్యార్థి జేఏసీ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.విజయ్ గౌడ్, జి.గణేష్ ,డీలర్ మల్లేష్, ఎల్లయ్య, రాజు సింగ్, బల్వీర్ సింగ్, గడ్డమీద గణేష్, అశోక్, ఆంజనేయులు, శేఖర్, సంతోష్, నర్సింగరావు, నరసింహ గౌడ్, రాజు తదితరులు హాజరయ్యారు.

# తునికి నల్ల పోచమ్మ హుండి ఆదాయం 7 లక్షల ,43 వేలు345 రూ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు14** మండల పరిధిలోని తునికి శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం హుండీ ఆదాయం రూ 7 లక్షల,43 వేల,345 రూపాయలు వచ్చినట్లు ఈఓ రంగారావు తెలిపారు. ఆలయం వద్ద గురువారం ఈవో రంగారావు ఆధ్వర్యంలో ఆలయ పూజారులు శివప్ప ,, విగ్నేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నాలుగు నెలల 19 రోజుల కు సంబంధించి అధికారులు, పోలీసులు, శ్రీ శివ కేశవ స్వచ్ఛంద సేవా సంస్థ ఉప్పల్ ,భక్తుల సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించాగా. రూ 7 లక్షల,43 వేల,345 రూపాయలు ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఆదాయాన్ని దేవాదయ శాఖ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కూచన్ పల్లి ఈవో శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, , ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ అనుమనోళ్ళ రాములు ,మాజీ సర్పంచ్ సాయిలు, పోలీసు సిబ్బంది ప్రవీణ్ ,శంకర్ , గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి, ,ఆలయ సిబ్బంది రాజు, అశోక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటలు వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

బిఆర్ఎస్ యువ నాయకులు పడమటి అనంత్ రెడ్డి.
కొండాపూర్ ప్రజా జ్యోతి
వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
పడమటి అనంత్ రెడ్డి.



**కొండాపూర్ ప్రజా జ్యోతి.** మండలాల ప్రజలకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, అవసరం అయితే తప్ప బయటకు రావద్దని, రైతులు పొలాల దగ్గరకి వెళ్ళినప్పుడు కరెంట్ వైర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి, భారీ వర్షాలు కురుస్తున్నందున విద్యుత్ స్తంభాలు, వైర్లకు తాకకుండా తగు జాగ్రత్తలు ప్రజలు తీసుకోవాలని గుంతపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు పడమటి ఆనంత్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, చెరువులు వద్ద వరద ప్రవాహం అధికంగా ఉన్న చోట వద్దకి ఎవరు వెళ్లవద్దన్నారు. వర్షం నీటి వల్ల రోడ్డుపై వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు. పిల్లలు, యువకులు చెరువులు, కాలువల దగ్గరకు సెల్ఫీలు తీసుకోవడానికి, ఈత కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదు, వర్షం సమయంలో చెట్ల కింద ఉండటం వల్ల పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉంది అందువల్ల చెట్లకింద ఉండరాదు, చేపలు పట్టుటకు, పశువులను మేపడానికి బయటకి వెళ్లకూడని తెలిపారు.

# ఆగస్టు 19 వరకు సెలవులు రద్దు భారీ వర్షాల కారణంగా.

**అత్యవసర పరిస్థితులలో పోలీసు శాఖను. రెవెన్యూ శాఖను సంప్రదించగలరు ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు**

**కల్హే ర్. 14. ఆగస్టు ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్. లో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎంపీడీవో రమేష్ బాబు సంబదింత సంబంధిత శాఖలకు చెందిన అధికారులతో ప్రత్యేక సమావేశమై స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సకాలంలో జెండావందనాన్ని ఆవిష్కరించి ప్రతి గ్రామము లోని. రహదారులు లోతట్టు ప్రాంతాలు.వాగులు వంకలు. శిథిలవస్థకు చేరుకున్న భవనాల గురించి ప్రజలకు అప్రమత్తం చేయాలని ఏమైనా ఆపద వస్తే తక్షణమే పోలీసు వ్యవస్థను గాని రెవెన్యూ వ్యవస్థను గాని సంప్రదించాలని ప్రజలను కోరాలని తెలిపారు పంచాయతీ కార్యదర్శులు ఎఫ్ ఏలు, టీ ఏ లు, ఏపీవో/ఈసీ లు, ఎంపీవో ఎంపీడీఓ లతో ఈజీఎస్. పారామితులకు సంబంధించి సమావేశం జరిగింది కార్మిక సమీకరణ నర్సరీ నిర్వహణ పిటింగ్ ప్లాంటేషన్, ఇంద్రమ్మ ఇండ్లు పని పురోగతి, పై



డేటా నిర్ణయ యాప్, పీఎం ఏవై -జి. సర్వే, గ్రామ పారిశుధ్యం, తాగునీటి సమస్యలు భారీ వర్షపాతం తీసుకోవలసిన చర్యలు మరియు అప్రమత్తంగా ఉండాలని సూచించబడింది. ప్రధాన కార్యాలయం నిర్వహించబడింది, ఆగస్టు 19 వరకు అన్ని రకం సెలవులను మంజూరు లేదు కావున ప్రతి ఒక్క అధికారి తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సమయపాలన పాటించగలరని వర్షాలు ప్రభావం అన్ని సమస్యలను సమీక్షించండి

# నార్కోటిక్ బాంబు స్క్వాడ్ తనిఖీలు

**ప్రజా జ్యోతి రేగోడ్:(ఆగస్టు 14)** మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రేగోడ్ ఎస్సై పోచయ్య నేతృత్వంలో గురువారం పోలీస్ సిబ్బందితో పాటు నార్కోటిక్ డాగ్ స్వాడ్‌ను వినియోగించి మండల కేంద్రమైన రేగోడ్,టీ లింగంపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న పాన్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కిరాణం షాపులు టీ స్టాల్ ప్రజలు తిరిగే స్థలాను తనిఖీలు నిర్వహించారు. పాన్ షాపుల పేరుతో నిషేధిత మాదక ద్రవ్యాల విక్రయాన్ని ఏలాగైనా అరికట్టాల్సిందేనని, యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే ఈ ప్రమాదకర పదార్థాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని అమలు చేస్తున్నామని, నార్కోటిక్ డాగ్ స్కాడ్ సాయంతో ప్రతి షాప్‌ను జాగ్రత్తగా తనిఖీలు చేయడం జరిగిందన్నారు.అక్రమ మాదకద్రవ్యాలు విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పాన్ షాపు యజమానులు నిబంధనలను పాటించకపోతే షాపుల మూసివేత సహా మరింత కఠిన చర్యలు




తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా 15 ఆగస్టు సందర్భంగా డాగులతో పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మహిళలకు 2.16 కోట్లు రుణాలు మంజూరు

**-అమీన్ పూర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మెప్మా, తెలంగాణ గ్రామీణ బ్యాంకు సంయుక్త కార్యక్రమం**




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం అమీన్ పూర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మెప్మా, తెలంగాణ గ్రామీణ బ్యాంకు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అన్ని అర్హతలు కలిగిన 22 స్వయం సహాయక మహిళా సంఘాలకు 2.16 కోట్ల రూపాయల రుణాన్ని మంజూరు చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ గ్రామీణ బ్యాంకు అమీన్ పూర్ బ్రాంచ్‌లో జరిగింది.ఈ సందర్భంగా బ్యాంకు చీఫ్ మేనేజర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సాధికారత సాధించేందుకు స్వయం సహాయక సంఘాలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అందించిన రుణాన్ని సమర్థవంతంగా వినియోగించి స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. మునిసిపల్ రెవెన్యూ ఆఫీసర్, శ్రీనివాస్, మునిసిపల్ మేనేజర్, సానిటరీ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మహిళలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. అమీన్ పూర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మెప్మా ద్వారా ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత....

**పెద్ద శంకరంపేట్ ఎస్సై ప్రవీణ్ రెడ్డి..**

**పేటలో జాగిలాలతో మత్తు పదార్థాలు డ్రగ్స్ కొరకు విస్తృత తనిఖీలు**



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత అని పెద్ద శంకరంపేట్ ఎస్సై ప్రవీణ్ రెడ్డి అన్నారు. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం పెద్ద శంకరంపేట బస్టాండ్ ఆవరణలో తర్ఫీదు పొందిన పోలీస్ జాగిలాలతో స్థానిక ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక పోలీస్ బెటాలియన్ తో బస్టాండు పరిసర ప్రాంతాలలో మత్తు పదార్థాలను గుర్తుపట్టడానికి తనిఖీలు చేపట్టినట్లు ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు. గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలను బస్సుల్లో రవాణా చేసే ముఠాలు బస్టాండు పరిసర ప్రాంతాలలో నిల్వచేసే అవకాశం ఉందన్నారు. నిలువచేసే మత్తు పదార్థాలను ముఠా సభ్యులు తీసుకెళ్లినప్పటికీ తర్ఫీదు పొందిన జాగిలాలు మత్తు పదార్థాలను గుర్తించగలుగుతాయని ఆయన తెలిపారు. అందుకోసమే ప్రత్యేకంగా పోలీస్ జాగి లాలతో తనిఖీలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు. మత్తు పదార్థ రహిత జిల్లాగా మార్చుడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు...

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా వంగేటి ప్రతాప్ రెడ్డి

**-రెండోసారి ఏకగ్రీవ ఎన్నిక**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి :** బిజెపి పార్టీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా వంగేటి ప్రతాప్ రెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకత్వం తనపై చూపిన విశ్వాసం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని, ప్రతి కార్యకర్తను సమన్వయంతో నడిపిస్తూ బిజెపి పార్టీ ని గ్రామస్థాయి నుంచి బలపడేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. కేంద్రం తీసుకుంటున్న ప్రజాహిత నిర్ణయాలు, రాష్ట్రంలో పార్టీ విస్తరణ, బలమైన వర్గీకరణ కోసం కృషి చేస్తామని తెలిపారు జిల్లాలో బిజెపి పార్టీ మరింతగా బలపడేలా ప్రతి గ్రామం, ప్రతి మండలంలో పార్టీ ని చైతన్యపరచడం తన మొదటి కర్తవ్యమని ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ప్రత్యామ్నాయం బిజెపి పార్టీ మాత్రమేనని,ఆయన అన్నారు.

# నా దేశం అగ్నిపూనిత, మహెూగ్ర రుద్రకాళిక,,,,

శత్రువుల కు మరపిరంగులం,,,,,

దేశమాత రక్షణ కోసం అ శువులు బాసిన అమరవీరులకు జోహార్లు అర్పిద్దాం,,,

దేశం నీకేమిచ్చింది కాదు దేశం కోసం సేవ చేయాలి,,,

స్వాతంత్ర సమరవీరులకు సలాము చేయు,,,,

నీ సార్వభౌమత్వ రక్షణకు ఎదురొడ్డి పోరాడు,,,

అణు అణువులో భరతమాత ను నిలుపుకో,,,,,

శత్రువులకు సింహ స్వప్నంగా మారాలి,,,,,

79వ స్వాతంత్ర దినోత్సవం దేశ రక్షణకు ప్రతిజ్ఞ కావాలి,,,,,



ప్రజా జ్యోతి రామాయంపేట ఆగస్టు 14 నేను నా దేశం పవిత్ర భారతదేశం అంటూ నీ దేశ పౌరుషం త్యాగాల చరిత్ర మన హృదయాల్లో ఖించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈనాడు కాదు ఏనాడైనా నీ దేశ సారాంశం మహెూన్నతం శత్రువులను చెండాడి వెన్ను చూపని ఖ్యాతి మనది. . దయాశీలత అప్పన్న హస్తం అందించి ఆదుకునే నైజం భారతీయులది ఈ తల్లి రత్నగర్భంలో జన్మించిన మనము మన తరతరాల పరంపర చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది . దానితోపాటు పౌరుషాన్ని త్యాగాలను ప్రదర్శించవలసిన ప్రతి భారతీయుడు మన చుట్టూ శత్రువుల కుట్రల పరిస్థితులను గమనించవలసిన బాధ్యత ఉన్నది నీకు కావలసిన సర్వ శక్తులు అనంత బలము ఎదిరించే సాహసము ఈ పుణ్యభూమిలో కావలసినంత ఉన్నది ఆనాడు శ్రీశ్రీ చెప్పినట్టుగా దేశంలో అవినీతి బంధుప్రీతి చీకటి బజారు మన సొమ్ము తింటూ మనకే వెన్నుపోటు దారులు మనదేశంలో కొనసాగుతున్న వారి పట్ల కూడా మనము అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉంది దాయాది దేశం గత 75 సంవత్సరాలుగా అమాయక పౌరుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సన్నివేశాలు మనందరం ఏకతాటిపై నిలిచి ఎదుర్కోవాల్సిన తరుణం వచ్చిందని తెలుస్తుంది స్వాతంత్రం పొడిచారన్న చరిత్ర తెలుసుకో,, త్యాగాల చరిత్రను పోరాట వీరుల శ్రమను మరుగున వేసి నేటి హింస భారత పరిస్థితికి కారణమైన వారు ఎవరో నిజాన్ని తెలుసుకో,, విప్లవ వీరులు వీర మాతల త్యాగాలను మంటగలిపి కనీస వారసత్వానికి అందకుండా విద్యా విధానంలో అడ్డుగోడలుగా నిలిచిన వారి గురించి కూడా తెలుసుకో,, వీరులెవరో ద్రోహులు ఎవరో నిజమైన చరిత్ర ఏమిటో ఈ స్వాతంత్ర దినోత్సవం వాస్తవాల నిలువుటద్దం కావాలి నేతాజీ సుభాష్ చంద్రబోస్ మోగించిన సమరభేరి తెల్లవారి గుండెల్లో పిరంగల్ గా మారాయి. ఒకవైపు మొదటి రెండో ప్రపంచ యుద్ధంలో నష్టపోయిన బ్రిటిష్ వాళ్ల కు అగ్నిగోళంగా దూసుకొస్తున్న ఆజాద్ హిందూ ఫౌస్ భయంతోనే స్వాతంత్రం ప్రకటించారని, వీరత్వంతో వచ్చిన ఈ వీర భారతం భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ చంద్రశేఖర్ ఆజాద్ ఝాన్సీ లక్ష్మీబాయి తాతియాతోపే బాదుషా లాంటి యుద్ధ వీరులను తలుచుకోవాల్సిన బాధ్యత నీదని గ్రహించుకో,,,,పోరాటం త్యాగం శీలం ఆత్మబలం యోగ బలం భారతీయలక్షణాలు. అల్లూరి సీతారామరాజు, క నెగంటి హనుమంతు దొడ్డి కొమరయ్య కొమరం భీమ్ లాంటి అగ్ని వీరుల వారసులం.ఈ దేశం నాకేమిచ్చిందని కాదు దేశానికి నేనేమి చేయాలి అని కానీ ఆలోచించకుండా సేవ చేయడం నా ధర్మం అని నిలబడు.స్వాతంత్రం నా జన్మ హక్కు అని అఖండ మేధావి బాలగంగాధర్ తిలక్, లాలా లజపతిరాయ్, తెల్లవారి తుపాకీ గుండుకు గుండె ఎదురు నిలిపిన ఆంధ్ర కేసరి వారి చరిత్రలను అన్వేషించాలి, నేటి యువతరం సుఖము సౌఖ్యము దురలవాట్ల పొందడానికి ఆరాట పడుతున్న రు ఆనాడు యువతరం స్వాతంత్ర పోరాటంలో సుఖ సంతోషాలే కాకుండా తిండి నీరు కూడా లేకుండా దేశమాత కోసం తుపాకి గుళ్ళకు ఉరికొయ్యలకు బలి అయిన చరిత్ర నీది,, వారిని స్మరించుకొని వారికి నివాళులర్పించి కంటనీరు పెట్టవలసిన సమయమిది,,గురజాడ గారు అన్నట్టు ఊసురోమని మనుషులుంటే దేశమే గతి బాగుపడునోయ్ అలా కాకుండా ఇది నా దేశం నా స్వచ్ఛమైన చరిత్రను కాపాడుకొని ముందు తరాలకు అందజేయడానికి సిద్ధం అవుతాను.. భారత దేశ ము పై ఓర్వలేక మనలను ఇబ్బందుల పాలు చేయాలని ప్రయత్నిస్తున్న పాకిస్తాన్ చైనా అమెరికా లాంటి అజ్ఞాన దేశాల సవాళ్లకు జవాబుగా మన చాణిక్య నీతిని ప్రదర్శిస్తున్న ప్రధాని సైన్యం జాతీయ వాద నాయకులకు కూడా మద్దతుగా నిలుద్దాం,,ఈ స్వాతంత్ర దినం మరో స్వాతంత్ర పోరాటానికి ప్రతీక కావాలి,, నా దేశం అగ్ని పునీత, మహెూగ్ర కాలిక ,అన్నపూర్ణ మాతంగి సరస్వతి సకల సంపదలు అందించే లక్ష్మీ మాత ఎల్లప్పుడూ నీడగా నిలిచి నిన్ను పాలన చేసే పార్వతి స్వరూపం జైహింద్.

# భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ప్రజలకు ఏదైనా ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి.

తాసిల్దార్ బి.అశోక్



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మల్కాపూర్ పెద్ద చెరువును భారీ వర్షం సూచన కారణంగా కొండాపూర్ తాసిల్దార్ బి. అశోక్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రానున్న 24 గంటల్లో వర్షపాతం ఎక్కువ ఉన్నందున మండలంలోని గ్రామాల ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని అన్నారు. రైతులు పోలాలకు వెళ్ళినప్పుడు బోరు మోటర్ యొక్క స్టార్టర్ నేరుగా తాగకూడదని అలాగే సరదా కోసం వాగుల్లోకి చెరువుల్లోకి వెళ్లి ప్రమాదవశాత్తు జరగరానిది జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కావున రానున్న 24 గంటలు మండల గ్రామాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా గ్రామాల్లో ఉన్న ఇనుప స్తంభాల వద్ద దూరంగా ఉండాలని తెలిపారు.

## ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**- 41 మంది లబ్ధిదారులకు 16 లక్షల 50 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** నియోజకవర్గ ప్రజల సంక్షేమం ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్ ల కు సంబంధించిన సంబంధించిన 41 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 16,57,500 రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వైద్య చికిత్సల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని తెలిపారు. దీని ద్వారా ప్రతి నెల లక్షలాది రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసిలు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన అధికారులు.



**అల్లాదుర్గం ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. 161 జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై గురువారం అధికారులు ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను పరిశీలించారు. అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, సంగారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్, హైవే అధికారులు, ఎస్సై శంకర్ లు ప్రమాదాలు జరుగుతున్న స్పాట్లను లో ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు వివరించారు.

## మంత్రి సోదరుని కుమార్తె వివాహ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి



**ఆందోలు, ఆగస్టు 14, (ప్రజా జ్యోతి):** వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సోదరుని కుమార్తె వివాహ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్, పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎమ్మెల్సీలు, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆందోల్ నుండి జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ రాంబాబు, ఎదిరి రమేష్, జర్నలిస్టులు రాజు, సంతోష్, ఫయాక్ లు పాల్గొన్నారు.

# మత్తుగా గమ్మత్తుగా కల్తీ కల్లు విక్రయాలు

అల్లాదుర్గం మండలంలో కల్తీ కల్లు విక్రయాలు.
రాంపూర్, కాయిదం పల్లి గ్రామాలల్లో జోరుగా కల్తీ కల్లు దుకాణాలు, డిపోలపై ఎక్సైజ్ అధికారుల నిఘా కరువు



**అల్లాదుర్గం ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. మండలంలో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. స్వచ్ఛమైన కల్లు కు బదులు ప్రాణాంతకమైన మత్తు పదార్థాలను కలుపుతూ కృత్రిమ కల్లును తయారు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ధనవర్జనే లక్ష్యంగా కొందరు వ్యాపారులు కల్తీ కళ్ళు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అల్లాదుర్గం మండలంలోని కాగితంపల్లి, రాంపూర్ గ్రామాలలో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయని స్వచ్ఛమైన కల్లు కు బదులు చెట్ల నుండి తీసిన కొద్దిపాటి కల్లులో, కృత్రిమ ప్రాణానంతక మత్తు పదార్థలు కలుపుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం తప్ప చర్యలు తీసుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజల విమర్శలు వినిపిస్తున్నాయి. ఆల్ఫోజలం, డైజోఫామ్ లాంటి రసాయనతో కల్లు తయారు చేయడం వల్ల సేవించేవారు మత్తులోకి వెళ్లిపోవడం, అనారోగ్య సమస్యల కు గురికావడం, కాకుండా ప్రమాదాలకు కూడా గురవుతున్న సందర్భాలు ఉన్నాయి. మోకాళ్ళ నొప్పులు, బుద్ధి మందగించడం, బిపి షుగర్ లాంటి, వ్యాధుల దరిచేరి ఆస్కారం ఉండడమే కాకుండా, మత్తులో ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి, కల్తీ కల్లు తో ఎన్నో నష్టాలు జరుగుతున్న సందర్భాలు అనేకం. ఎక్సైజ్ అధికారులు ఆయా ప్రాంతాల్లో తూతూ మంత్రంగా కల్లు దుకాణాలు తనిఖీ చేస్తూ మామూళ్లు తీసుకుంటూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నంత అధికారులు, నిఘా విభాగం వారు స్పందించి కల్తీకల్లు పై నిగా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## జోగిపేటలో తిరంగా ర్యాలీ..



**అందోలు, ఆగస్టు 14, (ప్రజా జ్యోతి):** జోగిపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మధ్యరంగం నుండి ప్రారంభమైన తిరంగా ర్యాలీ నాయకుల నినాదాల మధ్య పట్టణ పురవీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా బాజాపా నాయకులు మాట్లాడుతూ.. పార్టీ నాయకత్వం పిలుపుమేరకు అందోలు-జోగిపేట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. భారతీయులంతా కులమతాలకతీతంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవాలన్నారు. దేశ రక్షణలో కీలకంగా వ్యవహరించే సైనికుల ధైర్య సాహసాలకు జేజేలు పలుకుతూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో అందోల్ జోగిపేట బిజెపి అధ్యక్షురాలు పావని, జిల్లా కౌన్సిల్ మెంబర్ శివ శంకర్, నియోజకవర్గ కో కన్వీనర్ సుమన్, ఎస్టి మోర్చా నాయకులు రవీందర్, సీనియర్ నాయకులు నందకుమార్, పాపయ్య, ఆంజనేయులు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కాన్పులో ముగ్గురి పిల్లలకు జన్మనిచ్చిన తల్లి.

తల్లి, బిడ్డలు క్షేమం.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల కేంద్రానికి చెందిన మాచేపల్లి సభ సమీయుద్దీన్ దంపతులకు ముగ్గురు ఆడ పిల్లలకు ఒకే కాన్పులో జన్మించినారు. గత కొన్ని రోజుల నుంచి హైదరాబాద్ లో హైదర్ గూడ లోని ప్రైవేట్ హాస్పిటల్ ఫెర్నాండెజ్ లో చికిత్స తీసుకుంటున్నారు. ఒక్కసారిగా నిన్న రాత్రి సుమారు 10 గంటలకు ఆరోగ్యం బాగాలేనందున హైదరాబాద్ లో నీ ఫెర్నాండెజ్ కి తరలించడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. మార్గమధ్యలో నొప్పులు బాగా వచ్చినందున సంగారెడ్డి లోని సన్రైస్ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. అప్పటికే హాస్పిటల్ లో అందుబాటులో ఉన్న డాక్టర్ మల్లికా, డాక్టర్ క్రిష్ణ వద్ద తీసుకొని వెళ్ళారు. అప్పటికే నొప్పితో బాధపడుతున్న మహిళను పూర్తిగా పర్యవేక్షించి , కాన్పు చేయడానికి సిద్ధం అయ్యారు హుటాహుటినా అందుబాటులో ఉన్న తన సిబ్బందిని పిలిపించుకొని ఏర్పాటు చేసుకున్నారు. తమ సిబ్బందితో కలిసి సుఖాంతంగా ముగ్గురు పిల్లలకు కాన్పు చేయడం జరిగింది. తమ హాస్పిటల్ లో చూపించుకున్న మానవతా దృక్పథంతో డెలివరీ చేయడానికి సిద్ధం అయ్యారు . ఈ విషయం పట్ల స్థానికంగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి సమయంలో అయినా సరే మా ఆస్పత్రి యందు అన్ని చికిత్సలు చేస్తామని ఈ సందర్భంగా సన్ రైస్ ఆసుపత్రి ఎండి స్వామి గౌడ్ తెలిపారు. తల్లి బిడ్డలు సుఖాంతంగా ప్రసవం చేసుకొని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇంకో విషయం ఏమిటంటే కాన్పు అయిన మహిళకు రెండు సంవత్సరాల కూతురు గలదు.

## భారీ వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలి

రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి
తూప్రాన్ సిఐ రంగాకృష్ణ



**తూప్రాన్ ప్రజాజ్యోతి ఆగస్టు 14** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసినందున, మెదక్ జిల్లాలో అత్యంత భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తూప్రాన్ సీఐ రంగాకృష్ణ పత్రిక సమావేశంలో తెలిపారు.చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల దగ్గర ఉండరాదని, రోడ్లు పై వాహనాలు నెమ్మదిగా నడపలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలి సూచించారు. నీటి ప్రవాహాలను దాటే సమయంలో జాగ్రత్తలు వహించాలని, సెల్ఫీలు, రిల్స్ కోసం సాహసాలు చేయకూడదని, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లో తాకరాదని, భారీ వానలు వరదల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్ళకుండా తగు స్వీయ జాగ్రత్తలు పాటించాలని,రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదన్నారు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదని, వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, పొరలే సమయంలో దాటాడానికి ప్రయత్నించకూడదని, పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివాసం ఉండరాదు. ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# గుండారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు, షూ ల పంపిణీ



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 14 :** మండలంలోని గుండారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు, గ్రామానికి చెందిన కోరుకొప్పుల సంపత్ గౌడ్ 25,000 రూపాయలు విలువ గల క్రీడా దుస్తులను, అలాగే 11,000 రూపాయలు విలువ గల షూ లను గ్రామ మాజీ ఎంపీటీసీ ఎలుక లత-దేవయ్య విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ ఎలుక లత-దేవయ్య మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నపటి నుండే క్రమశిక్షణ, పట్టుదలతో చదివి గొప్ప స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారు సహాయం చేయడం పట్ల ప్రధానోపాధ్యాయులు ఉండ్రాళ్ల తిరుపతి, ఉపాధ్యాయుల బృందం, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. క్రీడా దుస్తులు, షూ లను అందజేసిన దాతలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, అంజుమ్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఎలుకంటి శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, రాజు, సంతోష్, పర్శరాములు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సుధీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..

సుధీర్ రెండవ వర్ధంతి సందర్భంగా.

బ్లడ్ డోనర్ వ్యవస్థాపకులు మొహమ్మద్ ముజాహిద్

కల్హే ర్. 14. ఆగస్టు ప్రజా జ్యోతి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అబ్బేందా గ్రామానికి చెందిన హెచ్. సుధీర్ 2వ వర్ధంతి సందర్భంగా సుధీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వర్ధంతి సందర్భంగా గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 40 మంది రక్తదానం చేశారు. ప్రత్యేకంగా, నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ ప్రధాన కార్యదర్శి మునీర్ తన 46వ సారి రక్తదానం చేయడం విశేషం. రేగోడ్ మండలం టీ.లింగంపల్లి గ్రామానికి చెందిన శాంరాయినోళ్ళ సంతోష్ రావు పాటిల్ ప్రేరణతో యువకులు అమృత్ రావు, సంబాజీ రావు, నితీష్ రావు, బస్వరాజ్, గోవింద్ రావు, నవీన్ రావు, రాహుల్ రావు, నర్సింగ్ రావు, సాయిరాం రావు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు మొహమ్మద్ ముజాహెద్ చిస్తీ మాట్లాడుతూ.. రక్తదానం హృదయ సంబంధిత సమస్యలను తగ్గించడంలో, కొత్త రక్తం ఉత్పత్తి కావడంలో, వ్యాధి నిరోధక శక్తి పెరగడంలో, ముఖ్యంగా అత్యవసర చికిత్సలో ప్రాణాలను రక్షించడంలో



సహాయపడుతుంది. ఈ కార్యక్రమం నిర్వహించిన సుధీర్ మిత్రులు మరియు వారి కుటుంబ సభ్యులు అభినందనీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ సభ్యులు సంతోష్ రావు, ఓం ప్రకాష్, బ్లడ్ బ్యాంకు సిబ్బంది విజయ్, జగన్, స్టాఫ్ నర్స్ లత తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్య స్థాపకులు సర్దార్ సర్వాయి పాపన్న

తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్

**హుస్నాబాద్ ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి ):**ఐమొగలుల పెత్తనాన్ని ధిక్కరించి బహుజన రాజ్య స్థాపన చేసిన తొలి తెలుగు తేజం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. గురువారం రోజున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాలను పురస్కరించుకొనిఅక్కన పేట మండల కేంద్రంలో తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొలి బహుజన చక్రవర్తి సర్దార్ పాపన్నకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఖిలాసాపూర్ గ్రామంలో నిరుపేద కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించాడు. జమీందారులకు జాకీర్దారులక అరాచకాలకు వ్యతిరేకంగా వ్యతిరేకంగా పోరాడిన డెక్కన్ విప్లవకారులు సర్దార్ సర్వాయి పాపన్న. మొగల్ సామ్రాజ్యాన్ని వనికించిన వీర యోధుడు. మరాఠా సామ్రాజ్యాధినేత చత్రపతి శివాజీ సమకాలికుడు సర్వాయి పాపన్న 12 మంది సైన్యాన్ని 12వేల సైన్యంగా తయారుచేసి మొగల్ చక్రవర్తుల పైన దండయాత్ర చేస్తూ వయసులోనే సర్వాయిపేట గ్రామంలో పెద్ద కోటను నిర్మించి అక్కడి నుంచి బహుజన పాలన అందించాడు. తన పాలనలో సామాజిక న్యాయానికి పెద్ద పీట వేశాడు.. గోల్కొండ కోట పైన జెండా ఎగరవేసి నిజాం గుండెల్లో వణుకు పుట్టించిన మహావీరుడు... పాపన్న చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ట్యాంకుబండు పైన విగ్రహాన్ని విగ్రహాన్ని నెలకొల్పాలని పాపన్న ఆశలను యువత



ముందుకు తీసుకు వెళ్ళినప్పుడే నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని తెలిపారు... ఈ కార్యక్రమంలో.... ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మార్క అనిల్ గౌడ్ హుస్నాబాద్ జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్, అక్కన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగంపల్లి ఐలయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, బుర్ర ప్రభాకర్ గౌడ్,ఉస్మానియా జెఎసి వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్, మల్లంపల్లి మాజీ సర్పంచ్ మార్క తిరుపతి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొంగని శ్రీనివాస్ గౌడ్, జాగిరి రవీందర్ గౌడ్, జాగిరి దేవేందర్ గౌడ్, తాళ్లపల్లి మల్లేశం, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, మండల జంపన్న యాదవ్, పత్తిపాక త్రిమూర్తి, మాచర్ల ఐలేష్, మల్లంపల్లి మాజీ ఎంపిటిసి మేక రమేష్ జె పోతారం మాజీ ఎంపిటిసి బానోతు భాస్కర్ నాయక్, భూక్య మోహన్ నాయక్, గంగారపు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీ విజయవంతం

చేర్యాల ఆగస్టు14(ప్రజాజ్యోతి):చేర్యాల మండలంలో రెవిన్యూ డివిజన్ సాధనకోసం గురువారం చేపట్టిన బైక్ ర్యాలీ విజయవంతంగా ముగిసింది.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ నర్సయ్య పంతులు మాట్లాడుతూ చేర్యాల మండలంలో (జేఏసీ)అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీ ముస్త్యాల గ్రామంలో మొదలుకొని ముస్త్యాల,వీరన్నపేట,చుంచునకోట, కడవేర్గు,పోతిరెడ్డిపల్లి,పెద్దరాజుపేట, నాగపురి, శబాష్ గూడెం గ్రామాల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించి ఇంటింటికి కరపత్రాలు



పంపిణీ చేశారని తెలిపారు.ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన బిఆర్ఎస్, బీజేపీ,సీపీఎం,టీటీడీపీ,టీఎంఆర్పీఎస్,వివిధ ప్రజాసంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సేవా స్ఫూర్తితో చికిత్స పొందుతున్న రోగుల మధ్య ఆత్మ ధైర్యం పెంచడానికి జన్మదినాన్ని జరుపుకున్న నవ యువకుడు అనిల్ పటేల్.



కల్హే ర్. 14. ఆగస్టు ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గ లోని ప్రముఖ బట్టల దుకాణంలో పనిచేస్తున్న అనిల్ పటేల్ తన జన్మదినాన్ని ప్రత్యేకంగా, సామాజిక సేవా పంథాలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఏరియా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న రోగులకు తాజా పండ్లు మరియు నీటి బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిల్ పటేల్ మాట్లాడుతూ.. నా పుట్టినరోజు సమాజానికి ఏదో ఒక విధంగా ఉపయోగపడేలా జరుపుకోవాలని అనుకున్నాను. రోగులకు చిన్న సహాయం చేయడం ద్వారా నాకు ఎంతో ఆనందం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ రమేష్, హాస్పిటల్ సిబ్బంది, బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకుడు ముజాహేద్, సామాజిక సేవాకర్త ఓం ప్రకాష్, పండరీ రెడ్డి, స్థానికులు పాల్గొని అనిల్ పటేల్ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఇలాంటి చిన్న సహాయాలు కూడా సమాజంలో సానుకూల మార్పుకు దారి తీస్తాయి, ఇతరులకు స్ఫూర్తి కలిగిస్తాయి అని స్థానికులు ప్రజలు అభిమానులు వక్తలు యువకులను ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలని ఆశిస్తూ ఆశీర్వాదములు అందించారు

## మండల ప్రజలందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

కొండాపూర్ తాసిల్దార్ బి.అశోక్.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల ప్రజలందరికీ కొండాపూర్ తాసిల్దార్ బి అశోక్ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## హరీష్ రావు ఆశీస్సులు తీసుకున్న సంతోష్ రెడ్డి



**జగదేవపూర్: ఆగస్టు 14(ప్రజాజ్యోతి)** బిఆర్ఎస్ యూత్ వింగ్ అలేటి సంతోష్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. హరీష్ రావు శాలువా కప్పి స్వీట్లు పెట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డిలను కలిశారు. వారంతా శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి వేడుకలు మరెన్నో చేసుకోవాలని, ఆయురారోగ్యలతో భగవంతుడి ఆశీస్సులతో బాగుండాలని ఆకాంక్షించారు.

# ఇంజనీరింగ్ కళాశాలకు బ్రాడ్ అంబాసిడర్ లు కావాలి









**త్వరలో సీఎం రేవంత్ తో శంకుస్థాపన**

**రానున్న పదేళ్లలో అధునిక సౌకర్యాల ఏర్పాటు**

**సాంకేతిక విద్యను గ్రామీణ స్థాయికి అందించడం ఆనందంగా ఉంది**

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**హుస్నాబాద్, ఆగష్టు 14( ప్రజా జ్యోతి ) :** హుస్నాబాద్ నియోజకవర్గం నాలుగు జిల్లాల మధ్యలో ఉందని అభివృద్ధి జరపాలని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక ఆధునిక విద్యను అందించాలని సంకల్పంతో శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల 4 కోర్సులతో ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఇంజనీరింగ్ కళాశాలకు బ్రాండ్ అంబాసిడర్ గా గుర్తింపు తెచ్చుకునే స్థాయికి ఎదగాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆకాంక్షించారు. గురువారం రోజున హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో శాతవాహన విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల మొదటి సంవత్సర తరగతిలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ప్రభాకర్ ఫోన్ ద్వారా విద్యార్థులకు సందేశాన్ని అందించారు. హుస్నాబాద్ 4 జిల్లాల మద్యలో ఉంది అభివృద్ధి జరపాలని ఉద్దేశంతో శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల 4 కోర్సులతో ప్రారంభించడం నాకు గుండె నిండా సంతోషంగా ఉందని నేను,వైస్ చాన్సలర్, కలెక్టర్,అందరం కళాశాల స్థాపనకు ఎంతో కృషి చేశామని తెలిపారు.రాబోయే 10 సంవత్సరాల అధునాతన సౌకర్యాలతో కూడిన కళాశాల నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు.మొదటి బ్యాచ్ మీదే మీరే కళాశాల అంబాసిడర్ లు కావాలని అన్నారు. మారుమూల గ్రామ పిల్లలు సాంకేతిక విద్యను వచ్చామని,ఎలాంటి సౌకర్యాలు అయినా ఎల్లపుడు అందుబాటులో అధైర్య పడవద్దని అండగా ఉంటానని తెలిపారు. కళాశాల భవన నిర్మాణ 35 ఎకరాల విస్తీర్ణంలో త్వరలో ముఖ్యమంత్రి చే శంకుస్థాపన చేస్తా అకడమిక్ విద్యా ప్రమాణాలు బాగా ఉండి ఇతర కళాశాలతోని పోటీ పడి చదువు చెప్పాలని అధ్యాపకులకు తెలిపారు. సౌకర్యాల విషయంలో నేను కలెక్టర్ కి చూసుకొంటాం చదవడం మాత్రం మీదే బాధ్యత భవిషత్ పునాది సక్రమంగా ఉండి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ కాసేపు కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థితో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ కే హైమావతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కళాశాల చదువునుండి ఇక్కడికి వచ్చామని, మంత్రి పొన్నం ప్రభాకర్ కళాశాల రావడానికి అన్ని సౌకర్యాలు అందివ్వడం కోసం ఎంతో కృషి, తపన చేస్తున్నారు. ఈ ప్రాంతం ఇంజనీరింగ్ కళాశాలకు అన్ని విధాల అర్హత ఉంది కాబట్టే ఇక్కడ ఇంజనీరింగ్ కళాశాల స్థాపనకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా పరిపాలన తరుపును అన్ని సౌకర్యాలు ఇవ్వడానికి తయారుగా ఉన్నాం. మంచి క్వాలిటీ ప్రొఫెషన్ లు ఉన్నారు.అతి త్వరలో శంకుస్థాపన చేసి నిర్మాణం వేగంగా చేపట్టి కొత్త కళాశాలను అందుబాటులోకి తీసుకువస్తామని, నేను చదుకున్నపుడు చిన్న షట్టర్ లో చదువుకున్న ఎక్కడ చదువుకున్నాం అని కాదు మనం ఎంత డెడికేటెడ్ గా చదువుకున్నామో అది ముఖ్యంఅని అన్నారు. మంచి పెసిలిటీ లు ఉన్నాయి ఫ్యూచర్ లో ప్రతి ఒక్కరూ ఒక ఎంటర్ ప్రైజేస్ గా ఉన్నత శిఖరాలకు ఎదగాలి. మీరు చదివేటప్పుడు కాన్సెప్ట్ అర్థం చేసుకోవాలని ఉన్నత స్థాయికి ఎదిగి ఈ ప్రాంతానికి జిల్లాకు మీ తల్లిదండ్రులు మంచి పేరు తీసుకోవాలని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ఇంజనీరింగ్ అని,యూనివర్సిటీ కి స్థాపనకు ఎన్నో ప్రశ్నలు,ఎలా స్టార్ట్ చెయ్యాలనీ మదిలో ఎన్నో ఆలోచనలు మెదిలాయని, క్లాస్ రూమ్,లాబ్స్,ప్రాక్టికల్ గదులు,అన్ని సౌకర్యాలు వస్తున్నాయి. టాప్ మోస్ట్ స్టాఫ్ ఉన్నారు. అందివ్వడం కోసం అన్ని విధాల కృషి చేస్తున్నామని తెలిపారు. అన్ని సౌకర్యాలు వచ్చేదాకా ప్రారంభం లో కొంచెం ఇబ్బందులు ఉంటాయని తల్లిదండ్రులు, విద్యార్థులు ఓపిక పట్టాలని తెలిపారు. పెద్ద స్థాయికి వెళ్ళవచ్చని,తెలంగాణ రాష్ట్రంలో మంచి మంచి అధ్యాపకులను రప్పించే బాధ్యత నాది మీరు ఇష్టపడి చదవాలని తెలంగాణలోని నంబర్ 1 కళాశాల చెయ్యాలని తెలిపారు.ఎప్పుడూ పాజిటివ్ గా థింక్ చెయ్యాలని నెగిటివ్ థింకింగ్ చేయకుండా భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో వెళ్ళాలని మీకు కళాశాలకు గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ మన శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో 4 కోర్సులతో మొదలు పెట్టడం శుభసూచకం, 35 ఎకరాల స్తలం కూడా కేటాయించారు. 1, 2 సంవత్సరాల లో పర్మనెంట్ కళాశాల బిల్డింగ్ లోకి వెళ్తాం.ఈ ప్రాంతంలో ఐటీ కాలేజ్ అవుతే బాగుండు అనే స్థాయి నుండి పాలిటెక్నిక్, మంత్రి చొరవతో ఇంజనీరింగ్ కళాశాల వచ్చింది. అందరం ఉత్సాహంతో కళాశాలలో అన్ని సౌకర్యాలు సమకూర్చి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్,యూనివర్సిటీ రిజిస్టర్ రవికుమార్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆర్డీఓ రామ్మూర్తి, ఏసిపి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం



స్వేరోస్ నెట్వర్క్ రాష్ట్ర ప్రతినిధి బొర్ర సురేష్ కుమార్

**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 14 :** బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టుని తీవ్రంగా ఖండిస్తున్నామని స్వేరోస్ నెట్వర్క్ రాష్ట్ర ప్రతినిధి బొర్ర సురేష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ, దీందా రైతుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, రైతుల పక్షాన నిరసన తెలిపిన క్రమంలో ఆయనను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజల పక్షాన నిలబడ్డ అయనను అరెస్టులు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తామని స్వేరోస్ నెట్వర్క్ తెలంగాణ రాష్ట్ర కమిటీ హెచ్చరిస్తుందని బొర్ర సురేష్ తెలిపారు.

## ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్న శేరి



**చేర్యాల ఆగస్టు 14(ప్రజాజ్యోతి):** చేర్యాల పరిసర ప్రాంత పేద ప్రజలకు గత కొంతకాలంగా సేవలు అందిస్తున్న చేర్యాల పట్టణానికి చెందిన శేరి బాల నారాయణ గుప్త ను మనం ఫౌండేషన్ సంస్థ వారు గుర్తించి సంస్థ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు లోని కళాభారతి సిటీ కల్చరల్ సెంటర్ లో 2025 సంవత్సరాన్ని పురస్కరించుకుని అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో శేరి బాలనారాయణ గుప్తా కు బెస్ట్ సేవా గోల్డెన్ నంది నేషనల్ డాక్టరేట్ అవార్డులకు ఎంపిక అయిన సందర్భంగా సంస్థ సభ్యులు ఉత్తమ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా శేరి బాల నారాయణ గుప్తాను పలువురు నాయకులు, వ్యాపారస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## విద్యుత్ షాక్ తగిలి కార్మికుడు మృతి



**చేర్యాల ఆగస్టు14 (ప్రజాజ్యోతి) :**విద్యుత్ షాక్ తగిలి కార్మికుడు మృతి చెందిన సంఘటన చేర్యాల మండలకేంద్రంలోని వేచరేణి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే వేచరేణి గ్రామ పంచాయతీ కార్మికుడు మెయిన్ పాషా(35) శుక్రవారం జరిగే స్వాతంత్ర వేడుకలకు జెండా ఎగురవేసే పైపును ఏర్పాటు చేసే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడు. స్థానికులు హుటాహుటిన చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా డాక్టర్లు నిర్ధారించారు.